# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.09.12.2024.

**<u>పెరుగుతున్న వాహనముల రద్దీ తగ్గింపు, ట్రాఫిక్ అంతరాయములను అధిగమించుటకు స్వయంగా పరిశీలించి ట్రాఫిక్ అధికారులకు తగు సూచనలు చేసిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమీషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర్ బాబు, ఐ.పి.యస్ గారు</u>**

విజయవాడ నగరములో రోజు రోజుకు పెరుగుతున్న వాహనముల రద్దీ మరియు ట్రాఫిక్ అంతరాయములను అధిగమించుటకు, శ్రీ ఎస్. వి. రాజ శేఖర్ బాబు, ఐ.పి.యస్, ఎన్.టి.ఆర్. జిల్లా పోలీసు కమీషనర్ వారి సూచన మేరకు నగర ట్రాఫిక్ విభాగము అధికారులు వి.యం.సి., నేషనల్ హైవే అథారిటీ, పంచాయత్ రాజ్ వారి సమన్వయంతో నగరములోని ఈ దిగువున పేర్కొన్న జంక్షన్ల వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గించుటకు కొన్ని మార్పులు అనగా ఫ్రీ లెఫ్ట్ సౌలభ్యము, డివైడర్ కటింగ్ ఏర్పాటు, జంక్షన్లలో నిర్మించబడిన గ్రీనరి ఐలాండ్ల నిడివి తగ్గించుట, జంక్షన్లలో పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగినది.

శ్రీ పోలీసు కమీషనర్ గారు ది 09-12-2024 వతేదీన (1) పి.యన్.బి.యస్. ఇన్ గేటు వద్ద రైల్వే బ్రిడ్జి క్రింద వున్నా డ్రైనేజి పై జరుగుతున్న నిర్మాణము (2) కనక దుర్గమ్మ వారధి జంక్షన్ వద్ద బౌద్ధ చక్రము ఐలాండ్ తగ్గించి అంతరాయము లేని ట్రాఫ్ఫిక్ ఏర్పాటుకు (3) స్క్యూ బ్రిడ్జి వద్ద బెంజి సర్కిలు నుండి రామలింగేస్వర్ నగర్ వెళ్ళుటకు డివైడర్ కటింగ్ ప్రతిపాదన (4) బెంజి సర్కిలు వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన రెండు ఫ్రీ లెఫ్ట్ లను (5) మహానాడు జంక్షన్ వద్ద గతంలో వున్న ట్రాఫిక్ రద్దీ గమనించి, నూతనముగా ఏర్పాటు చేసిన లయోలా కాలేజి నుండి వచ్చు ఫ్రీ లెఫ్ట్ డైవెర్షన్ డెంటల్ కాలేజి , రామవరప్పాడు నుండి వచ్చు సర్వీసు రోడ్డు ఫ్రీ లెఫ్ట్ డైవెర్షన్ మహానాడు రోడ్డు వైపుకు (6) రామవరప్పాడు వద్ద జరుగు తున్న రోడ్డు ప్రమాదములు నివారించుటకు మాహానాడు వైపు వున్నా డివైడర్ పొడవు తగ్గించిన ప్రదేశము (7) టంకశాల కట్టింగ్ వద్ద శ్రీ శక్తి కళ్యాణమండపము వద్ద ప్రస్తుతము వున్నా కానూరు రోడ్డు నిర్మాణము ప్రతిపాదన (8) ఎనికెపాడు 100 అడుగుల రోడ్డు జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గించుటకు , పావని కట్టింగ్ వద్ద ఏర్పాటు చేసిన సైనేజి (తాడిగడప, పోరంకి వెళ్ళు మార్గము) ని మరియు (9) పంటకాలువ రోడ్డు, కానూరు నుండి వి.ఆర్.సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజి నుండి తాడిగడప 100 అడుగుల రోడ్డునకు కలిసే నూతనముగా ఇటీవల ప్రారంభించిన ఫ్లైఓవర్ ప్రదేశములను మరియు నేతాజీ, రమేష్ హాస్పిటల్, మహానాడు జంక్షన్ల వద్ద ఏర్పాటు చేసిన పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టం మరియు ఐ.టి.యం.యస్ సిగ్నల్స్ స్వయంగా ట్రాఫ్ఫిక్ అధికారులతో కలిసి పరిసీలించి తగు సూచనలు చేసినారు.

ఈ ట్రాఫిక్ జంక్షన్ల సందర్శన కార్యక్రమములో శ్రీ పోలీసు కమీషనర్ గారి తో పాటు, ట్రాఫిక్ అడిషనల్ డి.సి.పి., శ్రీ ఏ.వి.యల్.ప్రసన్న కుమారు గారు, ట్రాఫిక్ సి.ఐలు మరియు యస్.ఐ.లు, పాల్గొన్నారు.

* * *